వైభవంగా శిఖర ప్రతిష్ఠాపన

న్యాల్‌కల్, ఫిబ్రవరి 13: మండలంలోని న్యామతాబాద్ గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయ శిఖర ప్రతిష్ఠాపన ఉత్సవాలు మంగళవారం వైభవంగా కొనసాగాయి. ఈ సందర్భంగా ఆలయంలో విశ్వానందగిరి మహారాజ్, సిద్ధిలింగేశ్వర మహారాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమలు నిర్వహిస్తున్నారు. బుధవారం ఆలయ శిఖ రం, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.


ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

కంగ్టి, ఫిబ్రవరి 13: విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తహసీల్దార్ విష్ణుసాగర్ ఆకాంక్షించారు. సంక్రాంతి సమయంలలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జుబేర్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాహుల్, సతీశ్ పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ కరపత్రం ఆవిష్కరణ

సంగారెడ్డి, ఫిబ్రవరి 13: స్త్రీ లేకపోతే సృష్టి లేదు అని, మానవ మనుగడ సాగడానికి మహిళామూర్తి పాత్ర గొప్పదని వీరశైవ లింగాయత్ సమాజం మహిళా ఉపాధ్యాక్షురాలు అరుణ అన్నారు. మార్చి 10న పట్టణంలోని పీఎస్ఆర్ గార్డెన్లో నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి సంబంధించి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ బిడ్డలను కాపాడుకున్నట్లుగానే సమాజ రక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలన్నారు. వీరశైవ లింగాయత్ మహిళ గౌరవ అధ్యక్షురాలు మంజుల, కంది మాజీ సర్పంచ్ విమల, ఉపాధ్యాక్షురాలు కరుణ, ఎంపీడీవో అశోక్, జగదీశ్వర్, గణేశ్, శ్రీశైలం పాటిల్, రాజు, వసంత, శశికళ, శోభ, అనిత, అన్నపూర్ణ, సంతోష పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న వీరశైవ లింగాయత్ మహిళా నేతలు

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

రామచంద్రాపురం, ఫిబ్రవరి 13: ప్రజలకు పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్ అన్నారు. మంగళవారం ఆర్సీపురం డివిజన్‌లోని సాయినగర్ కాలనీలో రూ.45లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్సీపురం డివిజన్‌ను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. డివిజన్‌లోని ప్రతి కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ ముందుకెళ్తున్నట్లు చెప్పారు.

కార్పొరేటర్‌గా మూడు సంవత్సరాల కాలంలో కోట్లాది రూ పాయాలతో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మణ్‌యాదవ్, వెంకటేశ్వర్లు, యాదిరెడ్డి, మాణయ్య, రాజు, పూజిత, లక్ష్మమ్మ, మల్లేశ్, నర్సింహ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పుష్పానగేశ్

ఆయుర్వేదాన్ని పరిచయం చేసిందే భారత్

తారా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్

సంగారెడ్డి కలెక్టరేట్, ఫిబ్రవరి 13: ప్రపంచానికి ఆయుర్వేదం, యునానీ, సిద్ధ, యోగను పరిచయం చేసింది భారత దేశమని తారా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ అన్నారు. కళాశాల వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం కళాశాలలో ఇమ్యూనిటీ బూస్టర్‌పై వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతికి సంబంధించిన ప్రతి అంశం మన ఆరోగ్యానికి సంతోషాన్ని కల్గిస్తుందని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన హోమియో వైద్యులు నర్మదాషిండే, ఆయుర్వేద వైద్యుడు శ్యాంసుందర్, యునానీ మెడిసిన్ వైద్యురాలు సమీరా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆయుర్వేదానికి సంబంధించిన పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు.

ప్రకృతిలో లభించే వన మూలికలు మనకు ఎలాంటి వ్యాధినైనా తగ్గించే శక్తిని కలిగి ఉంటాయన్నారు. అనంతరం విద్యార్థులకు ఇమ్యూనిటీ పెంచే మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రవీణ, వృక్షశాస్త్ర విభాగధిపతి డాక్టర్ విజయ, వృక్షశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సిద్దులు, డాక్టర్ పద్మజ, రాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తారా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్

వైభవంగా ఆదినారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు

జిన్నారం, ఫిబ్రవరి 13: తెలంగాణ కంచిగా పేరుగాంచిన కొడకంచి ఆదినారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. వేదపండితులు, ఆలయ పూజారుల ఆధ్వర్యంలో పూజాకార్యక్రమాలు జరుగుతున్నాయి. మొదటి రోజు సోమవారం రాత్రిస్వామి వారి తొలకి సేవ నిర్వహించారు. మంగళవారం సాయంత్రం స్వామి వారిని ఆలయ పరిసరాలు, గ్రామంలోని పురవీధుల్లో ఊరేగించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ఆదినారాయణ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ఫౌండర్, ట్రస్టీ చైర్మన్ అల్లాణి రామాజీరావు, మాజీ సర్పంచ్ శెట్టి శివరాజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు, బైక్ ఢీ : వ్యక్తికి గాయాలు

అందోల్, ఫిబ్రవరి 13: ఆర్టీసీ బస్సు బైక్‌ను ఢీకొనడంతో వ్యక్తికి గాయాలైనట్లు జోగిపేట ఎస్సై అరుణ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. అల్లాదుర్గం మండలం ముస్లాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మయ్య మంగళవారం సాయంత్రం బైక్‌పై జోగిపేటకు వెళ్లి తిరుగు ప్రయాణం అయ్యాడు. స్వగ్రామం ముస్లాపూర్ వెళ్తుండగా అన్నాసాగర్ చెరువుకట్టపై సంగారెడ్డి డిపోకు చెందిన బస్సు బైక్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో లక్ష్మయ్యకు కాలు విరిగి తీవ్ర గాయాలు కావడంతో వెంటనే జోగిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అందోల్: జోగిపేట నుంచి కేసీఆర్ సభకు..

హత్నూర : నినాదాలు చేస్తున్న నాయకులు,

ఝరాసంగం నుంచి..

చలో నల్లగొండకు బీఆర్ఎస్ శ్రేణులు

కృష్ణా నది ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతలను కేంద్రానికి అప్పగించడాన్ని నిరసిస్తూ మంగళ వారం నల్లగొండలో కేసీఆర్ చేపట్టిన భారీ బహిరంగ సభకు జిల్లా నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా, గోదావరి జలాల బోర్డుల నిర్వహణను కేంద్రానికి అప్పగించడంపై బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నరసన వ్యక్తం చేశారు. జై తెలంగాణ.. జై కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తూ ప్రత్యేక బస్సులు,కార్లలో సభకు బయలుదేరారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, ఫిబ్రవరి 13

గుమ్మడిదల : నల్గొండ సభకు బయలుదేరి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

వట్‌పల్లి నుంచి కేసీఆర్ సభకు..

నారాయణఖేడ్: నినాదాలు చేస్తున్న నాయకులు

మనూరు మండల కేంద్రం నుంచి..

న్యాల్‌కల్ నుంచి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

సమస్యల పరిష్కారానికి కృషి

బొల్లారం, ఫిబ్రవరి 13: బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డు బీసీ కాలనీలో మాజీ జడ్పీటీసీ కోలన్‌బాల్‌రెడ్డి మంగళవారం పర్యటించా రు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నీటి సమస్యతో పాటు డ్రైనేజీ, రోడ్ల సమస్యలపై స్థానికులు ఆయనకు విన్నవించారు. త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాలనీవాసులకు భరోసా ఇచ్చారు.

16న జాబ్ మేళా

సంగారెడ్డి కలెక్టరేట్, ఫిబ్రవరి 13: జిల్లాలోని నిరుద్యోగుల కోసం ఈ నెల 16న ఉదయం 11గంటలకు స్థానిక పాత వెలుగు కార్యాలయ ఆవరణలోని జిల్లా ఉపాధి కల్ప న కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వందన మంగళవారం ప్రకటనలో తెలిపారు. శ్రీచక్ర పాలి ప్లాస్ట్‌లో 20ఖాళీలను భర్తీ చేయనున్నట్టు పేర్కొన్నారు. ఐటీఐలో ఫిట్టర్, ఎలక్ట్రిషియన్‌లో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. అభ్యర్థులు 18నుంచి 25ఏండ్ల మధ్య వయస్సు ఉండాలన్నారు. వేతనం రూ.12 వేలు ఉంటుందని తెలిపారు. జాబ్‌మేళాకు సకాలంలో హాజరు కావాలని, వచ్చేటప్పుడు సంబంధి త ధ్రువపత్రాలతోపాటు ఆధార్, కుల ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ సెట్, బయోడేటా తీసుకురావాలని సూచించారు.

బొల్లారం కమిషనర్ బదిలీ

బొల్లారం, ఫిబ్రవరి 13: బొల్లారం మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డిని బదిలీ చేస్తూ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు విధులు నిర్వహించిన కమిషనర్ సంగారెడ్డిని తెల్లాపూర్ మున్సిపల్‌కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో కొత్తవారికి ఇంకా పోస్టింగ్ ఇవ్వలేదు. కొత్త కమిషనర్ రెండు రోజుల్లో విధుల్లో చేరే అవకాశం ఉందని కార్యాలయ వర్గాలు తెలిపాయి.

డంపింగ్‌యార్డు పనులు నిలిపివేయాలి

గుమ్మడిదల, ఫిబ్రవరి 13: మండలంలోని నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ఫ్యారానగర్ అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న డంపింగ్‌యార్డు పనులను వెంటనే నిలిపివేయాలని మంగళవారం మంత్రి దామోదర రాజనర్సింహకు కాంగ్రెస్ నాయకులు పుట్ట నర్సింగ్‌రావు, ప్రతాప్‌రెడ్డి, మద్దివీరారెడ్డి, నాగేందర్‌గౌడ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చని అడవిని, పంటపొలాలకు తీవ్ర నష్టం జరిగే విధంగా ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డు పనులను మొదలు పెట్టడం అన్యాయమన్నారు. వెంటనే డంపింగ్ యార్డు పనులను నిలిపి వేసి ఇక్కడి ప్రజల కు న్యాయం చేయాలని కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

మంత్రికి వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు

నలుగురికి స్వామి వివేకానంద ఐకాన్ అవార్డులు

జిన్నారం, ఫిబ్రవరి 13: జిన్నారం మండలానికి చెందిన ముగ్గురు స్వామి వివేకానంద ఐకాన్ జాతీయ అవార్డును అందుకున్నారు. వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వీరికి గోల్డెన్ స్టార్ యూత్ కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో నిర్వహించిన కార్యక్రమంలో మంగళవారం అవార్డులు అందుకున్నారు. మండల కేంద్రం జిన్నారం గ్రామానికి చెందిన ఏఐఎస్ఎస్‌డీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏర్పుల శ్రీనివాస్, మాదారం గ్రామానికి చెందిన ఏఐఎస్ఎస్‌డీ రాష్ట్ర నిర్మాణ కార్యదర్శి కాసాల అంబదాస్, సోలక్‌పల్లి గ్రామానికి చెందిన అమూల్యరెడ్డి గోల్డెన్ స్టార్ యూత్ కల్చరల్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు బింగి నరేందర్‌గౌడ్, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారి, హైకోర్టు సీనియర్ మహిళా న్యాయవాది సుభాషిని, నాట్యగురు అభినయశ్రీ కేఎన్ రాజేశ్వరీశ్రీధర్, రాధాకృష్ణ కూచిపూడి నాట్యాలయ డైరెక్టర్ కృష్ణప్రియ చేతుల మీదుగా స్వామి అవారులు అందుకున్నారు.

సీనియర్ జర్నలిస్టుకు ఐకాన్ అవార్డు

హత్నూర, ఫిబ్రవరి 13: హత్నూర మండల సీనియర్ జర్నలిస్టు బేగరి శ్రీహరికి స్వామి వివేకానంద ఐకాన్ జాతీయ అవార్డు లభించింది. జర్నలిజం, కూచిపూడి, సామాజిక సేవ, కళాకారులు తదితర రంగాల్లో నైపుణ్యం సాధించిన వారికి గోల్డెన్‌స్టార్ యూత్ కల్చరల్ ఆర్గనైజేషన్ సంస్థ వ్యవస్థాపకుడు బింగినరేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో అవార్డుల ప్రదానోత్సవం హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభలో అందజేశారు. తెలంగాణ ప్రభుత్వ మాజీ ఢిల్లీ ప్రతినిధి డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి, హైకోర్టు సీనియర్ న్యాయవాది అభినయశ్రీ చేతులమీదుగా అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని శ్రీహరి అన్నారు.

అవార్డు అందుకుంటున్న అమూల్యరెడ్డి

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

సంగారెడ్డి, ఫిబ్రవరి 13: రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణ, జీవాయువును పెంచేందుకు సమాజంలో ప్రతిఒక్కరూ తమ బాధ్యత తీసుకోవాలని ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ అండ్ బయోడీజిల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ అతిథిగృహం నుంచి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి పాదయాత్ర ప్రారంభించారు. వివేకానంద స్వామి, బాబు జగ్జీవన్‌రావ్, మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహాలకు పూలమాలలు వేసి యాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ ప్రతి పట్టణం, ప్రతి గల్లీ, రోడ్లను శుభ్రంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తున్న పారిశుధ్య కార్మికులను సన్మానించారు. కాలుష్యం లేని దేశంగా తీర్చిదిద్దడానికి అందరి సహాయ సహకారంతో సమస్యను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం కోసమే పాదయాత్ర చేస్తున్నామన్నారు.

అంతకుముందు తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు అశోక్ యాత్రకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు యాదయ్య, సభ్యులు రాములు, కొండయ్య, మల్లేశ్, రవిరాజు, వేణుగోపాల్, బాలకృష్ణారెడ్డి, ఇందూరి కృష్ణ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్‌పై ఉక్కుపాదం

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

సంగారెడ్డి కలెక్టరేట్, ఫిబ్రవరి 13: జిల్లాలో అక్రమ మైనింగ్‌పై ఉక్కుపాదం మోపాలని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ జరుగుతున్న క్వారీలపై చర్యలు చేపటాలన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ క్రాంతితో కలిసి ఆయా శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. విలువైన ప్రభుత్వ భూములను కాపాడాల్సిన భాద్యత రెవెన్యూ శాఖదే అని మంత్రి స్పష్టం చేశారు. జోగిపేట-అకోలా జాతీయ రహదారి 161పై చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని, అండర్‌పాస్‌లు లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ దవాఖానల్లో సదుపాయాలు ఉన్నాయన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, అదనపు ఎస్పీ అశోక్ పాల్గొన్నారు.

ఎంపీపీ పీఠం ఎవరి వశం?

- **బీఆర్ఎస్‌కు ఐదుగురు, కాంగ్రెస్‌కు ముగ్గురు ఎంపీటీసీలు**
- **కాంగ్రెస్ ఎంపీపీపై బీఆర్ఎస్ ఎంపీటీసీల అవిశ్వాసం**
- **26న బల నిరూపణకు అధికారుల నోటీసులు**

జిన్నారం, ఫిబ్రవరి 13: జిన్నారం ఎంపీపీ పీఠం ఎవరి వశం కాబోతున్నది? అనే చర్చ జిన్నారం మండల వ్యాప్తంగా రోజురోజుకూ పెరుగుతున్నది. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఉన్న ఎంపీటీసీల బలాబలాలు మారడంతో బీఆర్ఎస్ ఎంపీటీసీలు కాంగ్రెస్ ఎంపీపీపై అవిశ్వాసం పెట్టాలని అధికారులకు వినతిపత్రం అందజేయడంతో ఉత్కంఠ మొదలైంది. గత ఎంపీటీసీ ఎన్నికల్లో జిన్నారం మండలంలోని ఎనిమిది ఎంపీటీసీ స్థానాల్లో నాలుగు బీఆర్ఎస్, నాలుగు కాంగ్రెస్ గెలుపొందింది. ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు డ్రా నిర్వహించి నిర్వహించారు. ఎంపీపీ, వైస్ ఎంపీపీ పీఠాలు కాంగ్రెస్‌ను వరించాయి. కోఆప్షన్ సభ్యుడిగా బీఆర్ఎస్‌కు చెందిన వ్యక్తి ఎన్నికయ్యాడు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌కు చెంది న వైస్ ఎంపీ పీ గంగు రమేశ్, మాదారం ఎంపీటీసీ ఆకుల భార్గవ్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరా రు. బీఆర్ఎస్‌కు చెందిన జిన్నారం-1 ఎంపీటీసీ కె.లావణ్యానరేశ్ కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంపీటీసీల బలాబలాలు తారుమారయ్యాయి. బీఆర్ఎస్‌కు జిన్నారం-2 ఎంపీటీసీ వెంకటేశంగౌడ్, ఊట్ల ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ గంగురమేశ్, సోలక్‌పల్లి ఎంపీటీసీ స్వాతిప్రభాకర్‌రెడ్డి, కొడకంచి ఎంపీటీసీ బత్తుల సంతోషీమహేశ్, మాదారం ఎంపీటీసీ ఆకుల భార్గవ్‌తో కలిసి ఐదుగురు సభ్యులుండగా, కాంగ్రెస్‌కు వావిలాల ఎంపీటీసీ, ఎంపీపీ రవీందర్‌గౌడ్, గడ్డపోతారం ఎంపీటీసీ జనాబాయి, జిన్నారం-1 ఎంపీటీసీ కె.లావణ్యానరేశ్‌తో కలిపి ముగ్గురు సభ్యులు ఉన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల ఎంపీటీసీ సభ్యుల బలాబలాలు మారడంతో కాంగ్రెస్ ఎంపీపీ రవీందర్‌గౌడ్‌పై బీఆర్ఎస్ ఎంపీటీసీలు అవిశ్వాసం ప్రకటించారు. ఆర్డీవోకు వినతిపత్రం అందజేయడంతో ఈనెల 26న ఎంపీపీ స్థానానికి అవిశ్వాసం నిర్వహించేందుకు సభ్యులకు నోటీసులు ఇచ్చారు.

చేజారకుండా ప్రయత్నాలు

ఎంపీపీ స్థానం చేజారకుండా ఉండేందుకు కాంగ్రెస్ గట్టిగా ప్రయత్నిస్తున్నది. 26న జరిగే అవిశ్వాస సమావేశంలో అవసరమైన ఎంపీటీసీలను పెంచుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేపట్టింది. ఎంపీపీ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు అవసరమైన సభ్యుల బలం ఉండడంతో బీఆర్ఎస్ పట్టుదలతో ఉన్నది. బీఆర్ఎస్‌కు చెందిన ఐదుగురు ఎంపీటీసీలతో ముఖ్య నాయకులు మంగళవారం క్యాంపునకు వెళ్లడంతో రాజకీయం రసవత్తరంగా మారింది. ఒక ఎంపీటీసీనైనా లాగాలని కాంగ్రెస్, ఎవరికీ చిక్కొద్దని బీఆర్ఎస్ సభ్యులు ఎత్తుకు పైఎత్తుల వేస్తున్నారు.

అర్థమయ్యేలా చెప్పాలి

కోహీర్, ఫిబ్రవరి 13 : అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు అర్థమయ్యేలా పాఠాలు చెప్పాలని అజీమ్‌ప్రేమ్‌జీ ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు కోరారు. మంగళవారం కోహీర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లకు అజీమ్ ప్రేమ్‌జీ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. చిన్నారులకు ఆటపాటలతో బోధించాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలతో నైపుణ్యంలో వృద్ధి చెందాలన్నారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించాలన్నారు.

హక్కులను కాలరాస్తున్న కేంద్రం

కంది, ఫిబ్రవరి 13: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా 16న తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింలు పిలుపునిచ్చారు. మంగళవారం కంది మండలం చెర్లగూడెం, తోపుగొండ, చేర్యాల్‌లో గ్రామీణ బంధుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేండ్లు గడుస్తున్నా కార్మిక, కర్షకుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు.

పాశమైలారంలో అగ్నిప్రమాదం

పటాన్‌చెరు, ఫిబ్రవరి 13: పాశమైలారం పారిశ్రామికవాడలోని సీఎంహెచ్ పరిశ్రమలో మంగళవారం రియాక్టర్ పేలడంతో సాల్వెంట్, కెమికల్స్ డ్రమ్ములకు మంటలు అంటుకున్నాయి. ఆ మంటలు పక్కనున్న వనమాలి పరిశ్రమను చుట్టుముట్టాయి. ఈ ప్రమాదంలో నలుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని హుటాహుటిన దవాఖానకు తరలించారు. సీఎంహెచ్ పరిశ్రమకు విధులకు దాదాపు 12మంది కార్మికులు వచ్చారు. రాత్రి 8గంటల ప్రాంతంలో రియాక్టర్ పేలింది.

ఈ ప్రమాదంలో చిక్కిన కార్మికులు కొందరు తప్పించుకున్నా, నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. భారీగా ఎగిసిపడిన మంటలను స్థానిక పాశమైలారం ఐలా ఫైరింజన్‌తో అదుపు చేసేందుకు ప్రయత్నించారు. పక్కనున్న వనమాలి అర్గానిక్స్ పరిశ్రమకు మంటలు పాకడంతో రెండు కంపెనీల్లో మంటలు ఆర్పేందుకు పటాన్‌చెరు, బీడీఎల్ నుంచి వచ్చిన ఫైర్ ఇంజన్లు ఫోమ్ చల్లి మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నాయి. తీవ్రంగా గాయపడిన కార్మికుల వివరాలు కంపెనీ ప్రతినిధులు వెల్లడించలేదు.

PUBLIC NOTICE

To whomsoever concerned, of the general public is hereby informed that my client **Mr. BALINA HARI BABU** S/o. **POTHU RAJU** aged about 39 years, Occ: Pvt. Employee, R/o. H.No. 70-11-17/2, Patamata, Santhi Nagar, Venkateswarapuram, Vijayawada Urban, Krishna District, A.P-520010, is intending to purchase the below mentioned schedule property i.e. Open Plot bearing No.B-4/10 **Northern Side**, admeasuring area 125 sq. yards or 104.5 Sq. Mtrs (out of 250 sq. Yards) in Survey no.180, Situated at INDRESHAM Village, Patancheru Mandal, sangareddy district, and bounded as **NORTH:** Plot No.B-4/9; **South:** Plot No.B-4/10 PART; **East:** 25' Feet Wide Road; **West:** Plot No.B-4/17, from VADIGAPALLY SATYANARAYANA S/o. **VADIGAPALLY VITTAL GOUD** (Agreement Holder) (whereas originally **NAGANURI KUMAR** S/o. **N.RAMAIAH** is the absolute owner of the said property having purchased the same through Sale deed document No. 21527/2013, Dated. 13.12.2013 Regd. At RO Sangareddy) and my client paid the advance amount to agreement holder and both parties entered into an agreement of sale on Dated 07.02.2024, and my client proceed for registration. Hence, whomsoever of the public having rights/ claiming to have rights of any kind including that of mortgages, easements, assignments, alienations, gifts, leases, encumbrance, possession, interests, whether contingent or absolute, past or future etc in the above said property may file their objections, if any in writing together with supporting documents in evidence thereof, before us within 7 days from the date of this publication. Otherwise, it will be treated that there are no objections. No claims will be entertained later and my client will proceed with the execution and registration of sale deed in respect of the above said property.

Sd/- **KAMMARI SAI KUMAR**
B. VIJAY KUMAR
Advocates
OFFICE: 5-50, Chandanagar, Serilingampally Mandal, R.R.Dist, **Ph: 9652517517, 9505536771**